# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
30 జూలై 2025


## వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలి..

### ఏ ఈ ఓ రవితేజ..



**సుల్తానాబాద్, జులై 29 (నినాదం):** వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలనివ్యవసాయశాఖ ఏఈఓరవితేజ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్ది కుంట గ్రామంలో క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని ని ర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అ నంతరం మాట్లాడుతూ పంట దిగుబడి పైన కలు పు యజమాన్యం చాలా కీలకమని రైతులు సరైన యజమాన్య పద్ధతులు పాటించి కలుపును ని ర్మూలించాలన్నారు. సరైన మోతాదు మేరకు మా త్రమే పంటకు నత్రజని సంబంధిత ఎరువులు వాడాలని సాగులో సలహాలకు సంబంధిత వ్యవ సాయ అధికారుల సూచనలు పాటించాలని తెలి పారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు...

### నలుగురు సిబ్బందికి మెమోలు జారీ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**మంథని జూలై 29( నినాదం):** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటల వరకు ఆర్.ఎం.ఓ డాక్టర్ టి.వి. రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీ.రాజశేఖర్, ఎం.ఎన్.ఓ శంశీర్ ఖాన్, ఎన్.సి.డి కాంట్రాక్ట్ ఉద్యోగి సాహితీ ప్రియలు విధులకు హజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ గమనించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం లేదా సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి లేటుగా రావడం, బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయకపోవడం పై 3 రోజులలో వివరణ ఇవ్వాలని తెలుపుతూ కలెక్టర్ మెమో జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి విధులను వైద్య సిబ్బంది, వైద్యులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్



**భూపాలపల్లి, జిల్లా 29 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నేత, 19వ వార్డు మాజీ కౌన్సిలర్ కురుమిళ్ళ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సంఘం సభ్యులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, సంఘం పటిష్టానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## ఇరువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు

**కమలాపూర్ జులై 29 (నినాదం న్యూస్)** వ్యవసాయ బావి విషయంలో గొడవ పడిన ఇరువురు వ్యక్తుల పై కేసులు నమోదు చేశామని స్థానిక సి ఐ హరికృష్ణ తెలిపారు. సి ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కానిపర్తి గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనివాస్ ,వడ్లకొండ విజయ లు వారికి గ్రామంలో ఉన్న వ్యవసాయ భూముల వద్ద ఇద్దరి పొత్తులో ఉన్న బావి విషయంలో సోమవారం గొడవపడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు.ఈ సంఘటన పై దాడులు చేసుకున్న ఇరువురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ హరికృష్ణ తెలిపారు.

## పాఠశాల బస్సు ఢీకొని బాలిక మృతి



**మహాదేవపూర్ జులై 29,( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటి పల్లిలో ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొట్టడంతో బాలిక మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం మంగళవారం సూరారం లోని ప్రైవేట్ పాఠశాల బస్సు అంబటిపల్లి లోని సింగినేని మల్లేష్ భాగ్యల కుమారుడు అద్విత్ ను పాఠశాల బస్సు ఎక్కించడానికి భాగ్య తన కూతురు తేజస్విని(3)ను వెంటబెట్టుకుని వచ్చిందని కుమారుని బస్సు ఎక్కించే సమయంలో డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదవశాత్తు బాలికకు బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిందని వివరించారు . బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బుద్ధుడితో నా ప్రయాణం,

### నాటక ప్రదర్శన విజయవంతం చేయండి.

### -సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బుద్ధ నాగ.

**చేవెళ్ల జులై 29(నినాదం):** బుద్ధుడితో నా ప్రయాణం" అనే నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బుద్ధ నాగ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం,మొయినాబాద్ మండలం అజీజ్ నగర్, చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్డులో పివి కన్వెన్షన్ హాల్లో గురువారం సాయంత్రం 5 గంటలకు బుద్ధుడు తో నా ప్రయాణం నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నామని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్ నాగ తెలియజేశారు.నేటి ఆధునిక కాలంలో కొత్త టెక్నాలజీ తో చాలా అద్భుతంగా నిర్మాణం చేసిన కె కె రాజా గారి ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సమర్పణలో ఈ నాటక ప్రదర్శన ఉంటుందని,బుద్ధుని జ్ఞానోదయం, ధ్యానం, శాంతి సందేశం వంటి అంశాలను కళ్ళకు కట్టినట్లుగా, నాటకంలోని సంభాషణలు, పాటలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయన్నారు. కళాకారుల అద్భుత నటనకు, నాటకంలోని భావోద్వేగ దృశ్యాలకు ప్రేక్షకులు ముగ్ధులవుతారు.మన ప్రాంతంలో సాయంత్ర సమయాన ఇలాంటి మంచి కార్యక్రమమని కుటుంబ సభ్యులతో మిత్రలతో కలసి వీక్షించాలని సూచించారు.

## ఘనంగా నాగుల చవితి



**చేవెళ్ల జులై 29(నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం దగ్గర శ్రావణమాసం శుద్ధ చవితి పంచమి తిథులను పరిష్కరించుకొని తంగడపల్లి పట్టణంలో మల్లికార్జున స్వామి ఆలయం దగ్గర నాగుల పంచమి వేడుకలు భక్తులు అత్యాంత వైభవంగా జరుపుకున్నారు. భక్తులు కొలువై ఉన్న నాగేంద్రుడిని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం జులై 29 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, ఆంజనేయులు, సత్యనారాయణ, మధు, చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సారథి, జయపాల్ రెడ్డి,మల్లేష్, సాయి యాదవ్,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్,జులై 29(నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, అవుట్ పేషంట్ సేవలు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించి జ్వర పీడితుల వివరాలను తెలుసుకొని వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందుల నిల్వలు అందు బాటులో ఉంచుకోవా లని తెలిపారు. అనంతరం మండలంలోని జమొరిడి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యాలయ పరిసరాలు, మెను పట్టిక, వంటశాల, భోజనం నాణ్య తను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. కాలం చెల్లిన వస్తువులను వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్నానపు గదులు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని, విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూడాలని, దోమల అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గణితం, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టులపై విద్యార్థులను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వైద్యులు, తహసిల్దార్ భూమేశ్వర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజద్ పాషా, మండల విద్యాధికారి ఆడే ప్రకాష్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ భూములను

## ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకోవాలి

### అడ్వకేట్, పోలె విష్ణు



**చింతపల్లి, జూలై 29( నినాదం)** మండలంలోని వింజమూరు గ్రామంలో పేద ప్రజల కోసం విద్యా వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ భూములను కొందరు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అక్రమంగా ఆక్రమించారని, వాటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనపరచుకోవాలని బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ పోలే విష్ణు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సొసైటీ కింద గ్రామానికి చెందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు చెందిన వింజమూరు గ్రామ శివారులో కొంత భూమిని కొనుగోలు చేసి సొసైటీ ఏర్పాటు చేశారు. కానీ గత కొంతకాలంగా సొసైటీ కార్యకలాపాలు నిలిచిపోవడంతో, కొందరు అక్రమంగా సొసైటీ భూమిని ఆక్రమించి,లబ్ధి పొందారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సొసైటీ భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దండేటికర్ మోహన్, అరెకంటియాదయ్య,అరెకంటి మురళి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి

**-POW రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ.**

**-గుండాల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల కు పెంచాలి.**

**-పి వై ఎల్ నాయకులు పూనెం మంగయ్య.**




**గుండాల జులై 29(నినాదం):** దేశ పౌరులందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు నేడు పేద ,మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, సరిపడా మందులు సరఫరా చేయకుండా అసౌకర్యాలకు నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రులను మార్చుతున్నారని వారన్నారు. పి వో డబ్ల్యూ.పి వై ఎల్, పి డి ఎస్ యు ప్రతినిధి బృందం మంగళవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య లు మాట్లాడుతూ గుండాల ప్రభుత్వ ఆసుపత్రిను 30 పడకలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గుండాల ఆసుపత్రిలో కరెంట్ సౌకర్యం సరిగా లేదని, వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో నీటి కొరత ఉందని, హాస్పటల్ బిల్డింగ్ కు కిటికీలు, తలుపులు దెబ్బతిని అసౌకర్యంగా ఉందని వారన్నారు. ఈ పిహెచ్సికు 60 గ్రామాల నుండి రోగులు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారని వారికి ఆసుపత్రి సరిపోవటం లేదని దీనిని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని వారన్నారు. అలాగే గుండాల హాస్పిటల్ నందు ప్రతినెల 15 నుంచి 20 ప్రసవాలు జరుగుతున్న గైనకాలజిస్ట్ మహిళా డాక్టర్ లేకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ సమస్యలపై జిల్లా వైద్యాధికారిని కలిసి రిప్రజెంట్ చేస్తామని వారన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షించాలని , సీజనల్ గా వచ్చే వ్యాధులను నివారించే చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వై సావిత్రి, జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు బానోతు నరేందర్, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్షులు వూకె శ్రావణ్, పి ఓ డబ్ల్యు- పి వై ఎల్ మండల నాయకులు ఈసం విజయ, వి.అరుణ, ఈసం ప్రభాకర్ కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచిత ముతివాపు వ్యాధి నిరోధక టీకాలు

### జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్



**మిర్యాలగూడ జూలై 29:( నినాదం)**నల్లగొండ జిల్లాలో సుమారు 10 లక్షల గొర్రెలు, మేకలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు నల్లగొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి.రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక పశు వైద్యశాలలో విలేఖరులతో మాట్లాడుతూ నేటి నుండి ఆగస్టు 8 వరకు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీలి నాలుక వ్యాధి(మూతి వాపు రోగం) తొలుత తీవ్ర జ్వరంతో ప్రారంభమై నడవ లెని స్థితిలోకి గొర్రెలు, మేకలుంటాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఎటీ మేజ్, టీహెచ్ఎంఎన్ గడ్డి విత్తనాలు గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై ఇస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. తొలుత మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో గల గొర్రెలు, మేకలకు ఉచిత నీలినాలుక వ్యాధి(మూతి వాపు రోగం) నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం ఆలగడప, చింతపల్లి, పచ్చారుగడ్డ, వెంకటాద్రిపాలెం, గూడూరు గ్రామాలలో గల 3,644 గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, మండల పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, తుంగపాడు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఒలు జానిపాష, కృష్ణ , ఎల్ ఎస్ ఏ లు నాగేందర్, రమ్య, నాగరాజు యాదవ్, శ్రీకాంత్, ఓఎస్ లు గోపాలమిత్రలు, మైత్రిలు ఆలగడప, పచ్చారుగడ్డ గొర్రెల పెంపక దారుల సంఘాల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, చిర్ర మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు. మండలంలోని గొర్రెలు పెంపక దారులందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## ప్రకాష్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



మిర్యాలగూడ జూలై 29( నినాదం) మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులున్నాయా లేదా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, డెంగ్యూ, మలేరియా జ్వరాల టెస్టింగ్ కిట్స్ ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. పరిశీలించి స్టాక్ అయిపోతే వెంటనే తెప్పించాలని కోరారు. కేంద్రం ల్యాబ్ లో డెంగ్యూ, మలేరియా జ్వర పరీక్షలు నిర్వహించగా నెగెటివ్ వచ్చాయని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి వివరించారు. అర్బన్ పీహెచ్సి పరిధిలో ఉన్న 13 ఎస్సీ, ఎస్టీ? బీసి, మైనారిటీ గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఉండాలని, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ నిపుణ్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**సుల్తానాబాద్, జులై 29 (నినాదం ):** సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెం దిన జెట్టి మొండయ్య ముదిరాజ్ ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యంను మాజీ సర్పంచ్సర్పంచుల ఫోరం అధ్య క్షులు పడాల అజయ్ గౌడ్ అందించారు. మంగళ వారం తొగర్రాయి మాజీ సర్పంచ్ క్యాదాసి పద్మ చంద్రమౌళి లతో పంపిణీ చేపట్టారు. అనంతరం మొండయ్య ఆత్మకు శాంతి కలగాలని,వారికు టుంబానికి ప్రగాఢ సానుభూతినీవ్యక్తపరిచారు.


## వనపర్తి పట్టణ టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం





**వనపర్తి ప్రతినిధి, జులై 29(నినాదం)** వనపర్తి టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో మంగళవారం వనపర్తి పట్టణ టీబ్ల్యూ జేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షులుగా కడమంచి శేఖర్, ఉపాధ్యక్షులుగా చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా దుప్పల్లి సురేష్, కోశాధికారిగా సిరిగిరి శివ, కార్యదర్శిగా ఎండి.ముజీబ్ లను ఎన్నుకున్నారు. సంఘం గౌరవ సలహాదారులుగా బంకల రవి, ఎర్రమన్ను బాలరాజ్ లు నియమించారు. నూతన పట్టణ కమిటీ సభ్యులను టీబ్ల్యూ జేఎఫ్ జిల్లా నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు ఆంబటి స్వామి, రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో టీబ్ల్యూ జేఎఫ్ ను బలమైన శక్తిగా ఎదిగేందుకు పని చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి అవగాహన కల్పించే వార్త కథనాలను రాయాలన్నారు.అదే విధంగా ప్రభుత్వ పథకాలకు ప్రజలకు అందకుండా పక్కదారి పడితే లోతైన ఆలోచనతో అధికారులను, నాయకులను ఆలోచింపజేసే వార్తలు రాసి గుర్తుంపు తెచ్చుకోవాలన్నారు. జర్నలిస్టుల ప్లాట్లు, హెల్త్ కార్డ్ లు, ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ ల కోసం ప్రజాస్వామికంగా పని చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అందే విదంగా కృషి చేయాలని వారు కోరారు.వనపర్తి జిల్లాలో 14 మండలాల్లో టీబ్ల్యూ జేఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. త్వరలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏర్పాటు జరుగుతుందని వారు చెప్పారు. టి డబ్ల్యూ జె ఎఫ్ ఫెడరేషన్ నేడు జిల్లాలోని పెద్ద జర్నలిస్టుల సంఘంగా అవతరించనుందని వారు వెల్లడించారు. అందరి కృషి, పట్టుదలతో సంఘాన్ని బలోపేతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవి,శివన్న యాదవ్, ప్రచార కార్యదర్శి శాంతి సుజిత్,జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ సాగర్, టీబ్ల్యూ జేఎఫ్ నాయకులు వెంకన్న శెట్టి, చెన్నయ్య, పెబ్బేరు రవి, రవీంధ్ర నాయుడు, గుడిసే రాముడు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్



**సుల్తానాబాద్, జులై 29 (నినాదం):** సుల్తానాబాద్ మండలం నీరుకుల్లా శ్రీ మానేటి రం గనాయక స్వామి నీ గర్రెపల్లి వాస్తవ్యులు రిటైర్డ్ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ సిమిండ్ల తిరు పతి రావు పద్మావతి దంపతులు దర్శించుకున్నా రు. మంగళ వారం ఉదయం దేవాలయానికి చేరు కున్న వారికి పూజారులు స్వాగతం పలికారు. అ నంతరం రంగనాయక స్వామి దర్శనం అర్చన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చ కులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఈవో శంకరయ్య శాలువాతో ఘనంగా సన్మానించి స్వా మివారి ప్రసాదాన్ని అందించారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



### పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

### ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఓడి బియ్యం ప్రసాద వితరణ

**సుల్తానాబాద్, జులై 29 (నినాదం):** ప్రతి ఒక్కరు భక్తి భావంతో పెంపొందించుకోవాలని పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ స్పష్టం చేశారు.గౌడ కులస్తుల దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం నాగుల పంచమినీపురస్కరించుకొని ఓడిబియ్యం తో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గౌడ కు లస్తులు గౌడ సంఘంఆధ్వర్యంలో ఆషాడమాసం లో పెద్ద సంఖ్యలో ఇంటికి ఓ బోనం తో మహిళలు బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి కి పోసిన ఓడి బియ్యం తో నైవేద్యం సమర్పించి తిరుగు వారం నిర్వహించారు. ఎల్లమ్మ తల్లికి ప్ర సాదం సమర్పించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘం నేతలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్,మంద శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజ య్య గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీని వాస్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, కరుణాకర్ గౌడ్, మంద శివ గౌడ్, బత్తిని కృ ష్ణ గౌడ్, ఆనపురం శ్రీనివాస్ గౌడ్, తోపాటు గౌడ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో నాగుల పంచమి వేడుకలు

### పుట్టల వద్దకు అధిక సంఖ్యలో హాజరైన మహిళలు



**సుల్తానాబాద్, జులై 29 (నినాదం):** నాగుల పంచమిని పురస్కరించుకొని మండలం లో మహిళలు అధిక సంఖ్యలో పుట్టల వద్దకు చే రుకొని నాగ దేవత లకు పాలు పోసి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ప్రతి సంవత్స రం శ్రావణమా సంలో వచ్చే నాగులపంచమినిమహిళలు అత్యం త భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. శ్రావణమాసం మం గళవారం కావడంతో మండల కేంద్రంలోని హను మాన్ నగర్ లో ఆంజనేయస్వామి దేవాలయంలో ఉన్న పుట్టకు మహిళలు అధిక సంఖ్యలో చేరుకొ ని పండు, ఫలాలు, నైవేద్యాలు, సమర్పించి ప్రత్యే క పూజలు నిర్వహించారు హనుమాన్ ఆలయం లో కు సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆ యురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పాడిపంటలతో సంతోషంగా జీవించాలని వేడుకున్నారు. మండ లంలో పలు గ్రామాలలో పుట్టల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పాలు పోసి పూజ నిర్వహించారు.

బుధవారం, తెలంగాణ
30 జులై 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

1

## తల్లిదండ్రుల చెంతకు చేరిన తప్పిపోయిన బాలుడు



**చేవెళ్ల,జులై 29 (నినాదం):** తప్పిపోయిన ఏడేండ్ల బాలుడు తిరిగి తల్లిదండ్రులు చెంతకు చేరాడు. బాలుడి తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ కు చెందిన ఎల్లప్ప స్వాతి, వారి ఏడేండ్ల కుమారుడు ప్రవీణ్ తో బ్రతుకుతెరువు కోసం మొయినాబాద్ కు వచ్చి రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా.. సోమవారం ఎల్లప్ప స్వాతి ల కుమారుడు ప్రవీణ్ తల్లిదండ్రులకు చెప్పకుండా మొయినాబాద్ నుంచి మన్నెగూడ వరకు ఆర్టీసీ బస్సులో వెళ్లాడు. బస్ స్టేషన్ లో దిగడంతో ఒంటరిగా ఉన్న బాలుడిని గమనించిన స్థానికులు మన్నెగూడ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బాలుడిని స్టేషన్ కు తీసుకెళ్లి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు. ఇది గమనించిన చేవెళ్ల కు చెందిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, మహమ్మద్ యాసిన్ లు బాలుడు తల్లిదండ్రులను మొయినాబాద్ నుంచి మన్నెగూడ కు తీసుకువెళ్లి బాలుడిని వారి చెంతకు చేర్చారు. బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, మహమ్మద్ యాసీన్ల ను సోషల్ మీడియా ద్వారా పలువురు నేటిజెన్లు ప్రశంసల వర్షం కురిపించారు.

## తిరుపతి 21వ మహా పాదయాత్రకు ఘన ప్రారంభం





**జిన్నారం జూలై 29 (నినాదం):** పటాన్‌చెరు మహంకాళి దేవాలయం నుండి తిరుమల తిరుపతి వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య దర్శనం కోసం సీసాల రాజు ఆధ్వర్యంలో 21వ మహా పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా రామచంద్రాపురం లోని శ్రీ శ్రీ శ్రీ గండమ్మ తల్లి దేవాలయం వద్ద పాదయాత్ర బృందాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుధా శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో సాగనున్న ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు.

## సెయింట్ మైకెల్ యాజమాన్యంపై..
## మానవ హక్కుల కమిటీ ఆగ్రహం



**అల్వాల్, జూలై 29 (నినాదం):** అల్వాల్ జొన్న బండ లోని సెయింట్ మైకెల్ స్కూల్ లో నర్సరీ నుండి యుకెజి పిల్లలని గాలి ఆడని సెల్లార్ లో ఖుర్చోబెడ్తునారు అని తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనకు మేడ్చల్ మల్కాజిగిరి మానవ హక్కుల చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ మద్దత్తు తెలిపారు. గాలి ఆడని సెల్లార్ లో ఖుర్చోబెట్టి ఎయిర్ ప్యూరిఫైయర్ గాలి అందించడం చాలా ప్రమాదం, దీని వల్ల పిల్లలకి ఆరోగ్య సమస్యలు వొచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయి అని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారులు మరియూ సంబందిత ఇతరా అధికారులు వెంటనే తనిఖీలు చేసి పాఠశాల నిర్వహణపై తగినా చర్యలు తెలియజేసారు. తల్లిదండ్రులకి ఎలాంటి సమస్యలు వొచ్చినా తమ వెంట మానవ హక్కుల కమిటీ సభ్యులు ఉండి సమస్య పరిష్కరం అయ్యేలా చెస్తం అని తేలిపారు. ఈ సమావేశం చీఫ్- డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్, పోషకుడు- నరహరి రావు, సలహాదారు- నర్సింగ్ రాజ్, న్యాయ సలహాదారు- కరుణాకర్, సెక్రటరీ- రితిష్ రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ- గజానంద్ రాజ్, ప్రెస్ సెక్రటరీ- నరేందర్ సింగ్ పాల్గొన్నారు.

## నేరస్తుడికి జరిమానాతో పాటు జైలుశిక్ష
### తీర్పునిచ్చిన కొడంగల్ కోర్టు న్యాయమూర్తి

**కొడంగల్, జులై 29 (నినాదం):** నకిలీ పత్రాలు సృష్టించి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నించిన సంఘటన లో కొడంగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీరామ్ మంగళవారం ఓ వ్యక్తి కి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2015వ సంవత్సరం లో కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జయినుద్దీన్ కు సంబంధించిన సర్వే నంబర్ 297లో 38 గుంటలు, సర్వే నంబర్ 41 లో 11 గుంటలు మొత్తం ఎకరా తొమ్మిది గంటల భూమిని అదే గ్రామానికి చెందిన జీడి మల్లేశం నకిలీ పత్రాలు సృష్టించి కొడంగల్ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా అప్పటి తహసిల్దార్ రవికుమార్ నకిలీ పత్రాలుగా గుర్తించి కొడంగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ ఐ కే. సత్యనారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తుతో చార్జిషీటును కొడంగల్ మున్సిఫ్ కోర్టులో అందించారు. కేసుపై వాదోపవాదాల అనంతరం నేరస్తుడు జీడి మల్లేశంకు మంగళవారం మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూపాయలు 500 జరిమానా విధిస్తున్నట్లు న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పునిచ్చినట్లు కొడంగల్ ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు. పీపీ అభినయ్, కోర్టు కానిస్టేబుల్ రమేశ్ లు నేరస్తుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించారని ఎస్సై తెలిపారు.

## ఘనంగా రఘు గుప్త పుట్టినరోజు వేడుకలు



**చేవెళ్ల జులై 29(నినాదం):** చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉడుత రఘుగుప్త పుట్టినరోజు వేడుకలను మంగళవారం చేవెళ్లలో ఘనంగా జరిపారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులంతా ఐక్యమత్యంగా ఉండాలని, ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు రమేష్ గుప్త, వీరేందర్ గుప్త, నాయకులు పవన్, జయ సింహా రెడ్డి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**మౌలిక వసతుల విషయంలో నిర్లక్ష్యం వద్దు**
**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై29,(నినాదం):** 24 గంటలు వైద్య సేవలు అందించే పిహెచ్ సి సెంటర్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులకు ఆదేశాలు చేశారు. మంగళవారం కీసర మండలంలోని పిహెచ్ సి సెంటర్ ను డిఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎన్ని ఓపి కేసులు ఉంటాయని ఎన్ని ప్రసవాలు జరుగుతాయని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తారని అడిగారు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారా అని ఈ ఆసుపత్రి కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ల్యాబ్ ను మెడిసన్ రూమ్ ను ఆసుపత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు. వర్షం నీరు కురిసి గోడలు నిమ్మ రావడం పరిశీలించిన కలెక్టరు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన మరమ్మత్తులు సంబంధించిన ప్రతిపాదన లు తనకు పంపాలని మెడికల్ ఆఫీసర్ కు కలెక్టర్ సూచించారు. అనంతరం జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణాలను స్థలాన్ని ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు ఈ పర్యటనలో కీసర ఎమ్మార్వో అశోక్ మెడికల్ ఆఫీసర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను
# విజయవంతం చేయండి

**మహా సభలకు సంబంధించిన కరపత్రం విడుదల**
**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకి రామస్వామి**



**చేవెళ్ల జులై 29(నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి అన్నారు. మంగళవారం చేవెళ్లలోని భూ పోరాట కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు కే రామస్వామి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్ లో సిపిఐ జిల్లా 17 వ మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావు గారు సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహా గారు హాజరవుతున్నారని ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభలలో రంగారెడ్డి జిల్లాలో అన్ని గ్రామాలకు పార్టీ గ్రామ శాఖల నిర్మాణం చేపట్టడానికి భవిష్యత్తు కార్యాచరణ అదేవిధంగా ప్రజాసంఘాలను బలోపేతం చేయడానికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల పట్టాల కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ మండల కౌన్సిల్ సభ్యురాలు లలిత నరసయ్య పెంటయ్య శ్రీకాంత్ వెంకటమ్మ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల తర్వాత పదోన్నతులు కల్పించాలి

**• జిల్లా విద్యాధికారికి వినతి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఉపాధ్యాయుల బదిలీల తర్వాత పదోన్నతులు కల్పించాలని పిఎస్ హెచ్ఎం సంఘం జిల్లా కమిటీ భూపాలపల్లి ఆధ్వర్యంలో భూపాలపల్లి విద్యాధికారి ఎం రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాటశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్ గణపతి ప్రధాన కార్యదర్శి పంచిక భగవాన్ రెడ్డి జిల్లా సహ అధ్యక్షులు తంగెళ్ళ రాజి రెడ్డి లు మాట్లాడుతూ బదిలీలతో కూడిన ప్రమోషన్ షెడ్యూల్ ను విడుదల చేయాలని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో పి ఎస్ ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పండిత పిఈటి టీచర్లు అప్ గ్రేడేషన్ లో అర్హులైన వారికి ఫీటర్ క్యాటగిరి నుండి తీసుకోని న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో క్యాడర్ వారిగా సీనియర్ జూనియర్లకు విధులు కేటాయించాలనే తరతర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద చేశారు. అనంతరం పి ఎస్ హెడ్ మాస్టర్స్ సంఘం టెబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి రాజ గోపాల్, ఏఎంఓ లక్ష్మణ్, మహా ముత్తారం మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

# 21వ మహా పాదయాత్ర ప్రారంభం



**జిన్నారం జులై 29 (నినాదం) :** పటాన్ చెరు మహంకాళి ఆలయం నుంచి తిరుమల శ్రీవారి దర్శనార్థం బయలుదేరిన 21వ మహా పాదయాత్ర మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది. గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక దీక్షతో ఈ పాదయాత్రను పర్యవేక్షిస్తున్న సీసాల రాజు ఈసారి కూడా భక్తబృందానికి మార్గదర్శకుడిగా పయనమవుతున్నారు. ఈ యాత్ర కేవలం నడకయాత్ర కాదు ఇది భక్తి, నిబద్ధత, ఆత్మాన్వేషణకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ పవిత్ర సందర్భంలో, ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు మరియు కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ స్వయంగా హాజరై, సీసాల రాజు ని మరియు భక్తబృందాన్ని శాలువాలతో సత్కరించారు. మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ యాత్ర నిర్విఘ్నంగా భక్తిశ్రద్ధలతో సాగాలని శ్రీవారిని ప్రార్థించారు. అనంతరం భక్తుల బృందం హరిజపంతో తిరుమల వైపు కాలినడకన పయనమైంది. ఈ యాత్రలో కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన భక్తుడు మాణిక్యం కూడా పాల్గొన్నారు. ఆయనను ప్రిథ్వీరాజ్ ప్రత్యేకంగా సత్కరించారు. ఈ 21వ మహా పాదయాత్ర ధర్మమార్గంలో, భక్తిసంభరాల మధ్య, స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తున్నాం.

# నెక్కొండలో పాఠశాల, చెరువులను పరిశీలించిన కలెక్టర్



**నర్సంపేట, జులై 29(నినాదం):** నెక్కొండ మండలంలోని పాఠశాల, చెరువులను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం పరిశీలన చేశారు. మొదట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాల ను తనిఖీ చేశారు. హై స్కూల్లో మధ్యాహ్న భోజనం మెనూ పాటించడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణమైన ఇన్చార్జి బాధితులు కరెక్టుగా వర్తించలేదని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 8, 9, 10 వ తరగతి విద్యార్థులచే ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల, టీచర్ల హాజరు పరిశీలించారు. విద్యార్థుల హెల్త్ గురించి అడిగి తెలుసుకున్నారు. హెల్త్ కార్డ్స్ వచ్చాయా లేదా అనే అంశాన్ని జిల్లా వైద్య అధికారితో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్యం ,పరిశుభ్రత,నాణ్యమైన పౌష్టిక ఆహారం,విద్య అందించుటకు టీచర్లు ప్రధానోపాధ్యాయులు నిబద్ధత పాటించాలని కలెక్టర్ శారద ఆదేశించారు. అనంతరం అలంకానిపేట చెరువును కలెక్టర్ పరిశీలించారు. అధిక వర్షం వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను శారద ఆదేశించారు.

# నీటి ట్యాంక్ ఎక్కి మహిళ ఆత్మహత్యాయత్నం



**చింతపల్లి, జూలై 29( నినాదం):** భూ తగాదాల కారణంగా ఒక మహిళా నీటి ట్యాంక్ ఎక్కి తనకు న్యాయం చేయాలనీ కోరుతూ ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన ఘటన మంగళవారం మండల పరిధిలోని వింజమూరు గ్రామంలోజరిగింది. బాధితురాలు అరేకంటి లక్ష్మి దేవి తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తనకు, తన కుటుంబ సభ్యులకు మధ్య గత కొంత కాలంగా భూ వివాదాలతో పాటు, ఆస్తి తగాదాలు ఉన్నాయని తెలిపింది. తన భర్త మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తనకు ఆస్థి విషయం లో న్యాయం చేయడం లేదని ఆరోపించింది. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం గ్రామాంలోని మిషన్ భగీరధ నీటి ట్యాంక్ ను ఎక్కి తనకు న్యాయం చేయాలనీ ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా, సమాచారం అందుకున్న సంఘటన స్థలానికి చేరుకొని ఆమెను రక్షించారు.

## కొలను హనుమంతరెడ్డిని కలిసిన నూతన అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని శ్రీ బాలాజీ ఎంక్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన పద్మ రావు ఆధ్వర్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను హన్మాంతారెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ ఎస్ రాజు, అంజయ్య గౌడ్, ప్రసాద్ రాజు, వర్ధిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నారాయణ శివకాంత్, ఆదిత్య పాపినేని, కమిటీ కోఆర్డినేటర్ శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



**నర్సంపేట, జులై 29(నినాదం):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఎదో ఒక రోజు పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని సీనియర్ జర్నలిస్ట్ ఈదుల కృష్ణ అన్నారు. ఖానాపురం మండలం కొత్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో 39 సంహాత్సరాలు ఉపాధ్యాయులుగా, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సేవలం దించిన మాదాసి చంద్రమౌళి పదవీవిరమణ కార్యక్రమం మంగళవారం కొత్తూరు పాఠశాల లో జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చంద్రమౌళిని పూలమాల, శాలువా లతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ గత 39 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎనలేని సేవలుఅందించాడన్నారు. మాదాసి చంద్రమౌళి జెడ్పిహెచ్ఎస్ కొత్తూరు గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నారు. ఈ కార్యక్రమం లో ఈదుల అరుణ, కృష్ణ గగన్ ,చెర్విక్‌తదితరులు పాల్గొన్నారు.

## వెదురు బొంగు సాగుకు దరఖాస్తులు ఆహ్వానం



**మహాముత్తారం, జూలై 29(నినాదం):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో కొత్తగా ఈ సంవత్సరం వెదురు బొంగు సాగుకు దరఖాస్తుల ఆహ్వానినిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. ఉపాధికారులు కనీస 20 రోజులు పని చేసే ఉండాలని, కుటుంబంలో ఒక వ్యక్తికి 15 గుంటల పట్టా లేదా ఆరో ఎఫ్ ఆర్ పట్టా స్థలం కలిగియుండినచో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి 60 మొక్కలు చొప్పున ఇవ్వబడుతాయని, దరఖాస్తుతో పాటు రైతాంగికార పత్రం పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ఉపాధి కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంటు జిరాక్స్ గ్రామపంచాయతీ తీర్మాలను సమర్పించాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ, మండల కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు



**సూర్యాపేట ప్రతినిధి జులై 29 (నినాదం):** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి, ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో మంగళవారం నాగుల చవితి సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో నాగ ప్రతిమకు అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరిం చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. దేవాలయాలలో నాగేంద్రుస్ని కీర్తిస్తూ మహిళలు భక్తిభజనలు నిర్వహించారు.

# ప్రజా సంక్షేమమే, ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**మా దృష్టి అభివృద్ధి మీద,కౌశిక్ రెడ్డి దృష్టి చిల్లర రాజకీయాల మీద**
**ఫోన్ ట్యాపింగ్ సూత్ర దారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులే,**
**ఏళ్లుగా పరిష్కారం కానీ పనులకు మోక్షం కల్పిస్తున్నాం**
**త్వరలో హుజూరాబాద్ కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల**
**మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్**





**జమ్మికుంట, జూలై 29 (నినాదం) :** కేసీఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని,అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర రాజకీయాల మీద దృష్టి పెడితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్డిఎఫ్ ఫండ్ కింద పది కోట్ల రూపాయలు మంజూరు చేస్తే అభివృద్ధి చేస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,గడిచిన 18 నెలల్లో నియోజకవర్గంలోని ఐదు పాఠశాలలకు కోటి 13 లక్షల నిధులు వెచ్చించామని,నీటి సమస్యకు కోటి రూపాయలు వెచ్చించామని అన్నారు.ఉప ఎన్నికల సమయంలో అడ్డగోలుగా ప్రొసీడింగులు ఇచ్చి తరువాత రెండేళ్లు విప్ గా,ఎమ్మెల్సీగా ఉండి కౌశిక్ రెడ్డి ఏం చేయలేక ఇప్పుడు ఆది కావాలి ఇది కావాలి అనడం విడ్డూరంగా ఉందని,నియోజకవర్గంలో కుల సంఘాలు,మహిళా భవనాలతో పాటు,ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరీ,20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు పనులు త్వరలో చేపడుతున్నామని అన్నారు.గతంలో ఇక్కడి నుండి నాయకత్వం వహించి ఉన్నత పదవులు అనుభవించిన వారు ఈ ప్రాంతంలో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న పనులకు శ్రద్ధ చూపలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన ఎంజెపి పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని,ఆయా మండలాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు.డైట్,కాస్మటిక్ చార్జీలను పెంచామని,పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ 18 నెలలలో చేసి చూపించిందని,రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యంలాంటివి తీసుకొచ్చిందని అన్నారు.

**ఆరు గ్యారంటీ లను ప్రతీ ఇంటికి చేరవేస్తున్నాం...**

ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందనీ,కళ్ళు ఉండి కూడా చూడలేని స్థితిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత బస్సు ద్వారా కోటి 30 లక్షల టిక్కెట్లు మహిళలకు ఇవ్వగా 52 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కూడా చేశామని,తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతు భరోసా ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీది అని,రైతులకు బోనస్ పూర్తిస్థాయిలో అందజేశామని ఈ సంవత్సరం కూడా అదే తరహాలో ఇస్తామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకు నెలకు 5,6 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని,అయినా భారం అనుకోకుండా పనులు చేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు 4వేల రూపాయలు ఆదా అవుతోందని అన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులే.**
**ఫస్ట్ లుక్ కే ఉలిక్కిపడితే టీజర్ కి కౌశిక్ రెడ్డి పరిస్థితి ఏంటో.**

ముఖ్యమంత్రి ప్రైవేట్ హ్యాకర్లతో ఫోన్లు హ్యాకింగ్ చేయించామనడం సిగ్గుచేటని ప్రణవ్ మండిపడ్డారు.నిరాధార ఆరోపణలు చేసి అల్ప సంతోషం పొందే కౌశిక్ రెడ్డికి,ముఖ్యమంత్రి పై ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బహిరంగంగానే గుణపాఠం చెప్తామని,ఫోన్ హ్యాకింగ్ దేశంలోనే మొట్టమొదటగా మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని ఆది ఆధారాలతో సహా రుజువైందని గుర్తుచేశారు.కౌశిక్ రెడ్డి తన పెద్ద బాస్ చిన్న బాస్ ల మెప్పు పొందడానికి ఇదంతా చేస్తున్నాడని,ముఖ్యమంత్రిని తిట్టే స్థాయి కాదని,వెంట్రుకతో సమానమని,బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డిని ఏం చేయలేకపోయారని, రేవంత్ రెడ్డి దమ్మేంటో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చూపించారని, అంతగా తెలుసుకోవాలి అనుకుంటే కేసిఆర్,కేటీఆర్ అడిగితే చెప్తారని అన్నారు.రేవంత్ రెడ్డి వల్ల ఒకరు ఫామ్ హౌజ్ కు పరిమితం కాగా మరొకరు దేశాలు తిరుగుతున్నారని, మొన్న ఎన్ఎస్యూఐ విద్యార్థులు చూపించింది ఫస్ట్ లుక్ మాత్రమేనని ఇంకా టీజర్,ట్రైలర్, సినిమా బాకీ ఉందని అన్నారు.కౌశిక్ రెడ్డి రీల్స్ లో మాత్రమే ఉంటారని రియాల్టీలోకి ఉందరని అన్నారు.

**బీజేపీ,బీఆర్ఎస్ ములాఖాత్..**

బిజెపి ఎంపీ సిఎం రమేష్ బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని చెప్పడంతో కేటీఆర్ ఉలిక్కిపడుతున్నారనీ,అసలు బీజేపీ ఎంపీ ఇంటికి కేటీఆర్ ఎందుకు వెళ్ళాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ స్వంత లాభం కోసం పార్టీ విలీనానికి వెనకాడని కేటీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను ఏం కాపాడుతారని ప్రశ్నించారు.తెలంగాణ ఇచ్చిన,తెచ్చిన కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ ను సర్వతాముఖోభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.

# ఉపాధ్యాయ జేఏసీ కరపత్రం ఆవిష్కరణ

**ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నా**
**ఉపాధ్యాయ సంఘం నాయకుడు రామంచ బిక్షపతి**



**భీమదేవరపల్లి జూలై 29 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం రోజు ఉపాధ్యాయ జేఏసీ నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకుడు రామంచ బిక్షపతి మాట్లాడుతూ, పాఠశాలలో ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఉపాధ్యాయ సమస్యల పోరాట కమిటీ దశల వారీగా తీసుకున్న కార్యక్రమాలలో భాగంగా ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో తలపెట్టిన ధర్న కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డి టి ఎఫ్ మండల అధ్యక్షుడు దాసరి రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొమురయ్య రవిప్రకాష్ శ్యామ్ సుందర్ ,సునంద, రాజ్యా ప్రభ,శ్రీదేవి, శ్రీలత,సునీత దేవి తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక రవాణాకు అనుమతులు మంజూరు

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో (నినాదం) :** వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని 7 ఇసుక రీచ్ ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతులను మంజూరు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో డిస్టిక్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం ఊటూరు-2, ఊటూరు-1, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక పోతిరెడ్డి పల్లి రీచ్ లను కేటాయించినట్లు పేర్కొన్నారు. చేగుర్తి ఇసుక రీచ్ ను ప్రభుత్వ అవసరాలు, ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మల్యాల, పెగడపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు రామడుగు మండలం మోతె లోని ఇసుక రీచ్ నుండి 15000 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకునేందుకు అనుమతించారు. ఈ సమావేశంలో ఆర్టీవో మహేశ్వర్, మైనింగ్ శాఖ ఏడి రాఘవ రెడ్డి, ఈఈలు బలరామయ్య, రవీంద్ర కిషన్, జిల్లా ఇరిగేషన్ అధికారి జగన్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జియాలాజిస్ట్ ప్రసన్న , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సరైన మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ విఫలం**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, జూలై 29 (నినాదం) :** గురుకుల పాఠశాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు చూస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని సైదాపూర్ కస్తూర్బా పాఠశాల లో ఎలుకలు దాడిలో గాయపడిన విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో విద్యార్థిపై 1,25,000 రూపాయలను ఖర్చుచేసి 100కు పైచిలుకు గురుకుల పాఠశాలను సుమారు 7 లక్షల విద్యార్థులు చదువుకునే విధంగా గురుకులాలను ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు ఉన్నరావృతం అవుతున్నాయని ఆయన అన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తులపై లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాల పరిస్థితి అధ్వానంగా తయారవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ, గురుకుల పాఠశాలపై శ్రద్ధచూపి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని ఆయన కోరారు. విద్యార్థుల కు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులుల రక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం




**ఆసిఫాబాద్, జూలై 29(నినాదం న్యూస్) :** పులుల రక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం అవుతుందని ఆసిఫాబాద్ అటవీ డివిజన్ అధికారి దేవిదాస్ అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పులుల దినోత్సవంలో భాగంగా ఆసిఫాబాద్ లో చేపట్టిన బైక్ ర్యాలీ కు జెండాలు ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులుల సంర క్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. పోడుసాగు వల్ల అటవీ విస్తీర్ణం తగ్గడంతో పులుల సంరక్షణ కష్టంగా మారిందన్నారు. దీనికి అడవులను నరకకుండా ఉండడమే పరిష్కారం అన్నారు. జిల్లాలోని గిరిజనులకు పలుచోట్ల వెదురుతో వస్తువులు ఏవిధంగా తయారు చేయాలనే అంశాన్ని నేర్పిస్తున్నామన్నారు. ఆదివాసీలకు అటవీశాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కార్యాలయం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ హెడ్ క్వార్టర్స్ మీదుగా ఎమ్మెల్యే ఇంటి ముందు నుండి సబ్ జైలు మీదుగా కార్యాలయం వరకు సాగింది. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్, డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ఝాన్సీరాణి, విజయ్ ప్రకాష్, సెక్షన్ అధికారులు మహేందర్, విజయ్, సతీష్, బీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరులో పారిశుద్ధ్యం.. అస్త వ్యస్తం

**పేరుకుపోయిన వ్యర్థాలు,**
**చెత్తాచెదారం ఏమిటి చెత్త నిర్వహణ ?**







**చెన్నూరు, జూలై29 (నినాదం) :** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దిశా నిర్దేశం చేస్తారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే కలిగే ప్రయోజనాలు వివరిస్తారు. యంత్రాంగం నిర్లక్ష్యంతో పారిశుధ్య మెరుగుదల విషయంలో చెన్నూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో చెత్త చెదారం ఇతర వ్యర్థాలు పెద్ద మొత్తంలో పేరుకుపోయి కనిపిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదునీ పట్టణ ప్రజల ఆవేదన డ్రైనేజీలు వ్యర్థాలతో నిండి కంపు కొడుతున్నాయి. దీంతో దుర్వాసనతో స్థానికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొన్నిచోట్ల రాత్రి పగలు తేడా లేకుండా మూగజీవాలు రోడ్లపైనే స్వైరావిహారం చేస్తున్నాయి రహదారులు చెత్తతో దర్శనమిస్తున్నాయి. భారీ వర్షం వస్తే రహదారి అంతా చిందర వందరంగా మారుతుంది. ఎక్కడెక్కడ అంటే.. చెన్నూరు పట్టణంలోని తొమ్మిదవ వార్డులో ఎంతో ప్రఖ్యాతిగాంచిన సోమేశ్వరాలయానికి దగ్గరలో చెత్తా, చెదారము వేయడంతో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం తో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆరవ వార్డు పద్మా నగర్ ముందు లైన్ లో గల కాలనీలో కనీసం మట్టి రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొంది. మట్టి రోడ్డుపై పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో చిన్నపిల్లలకు స్కూళ్లకు వెళ్లాలంటే నడవలేని పరిస్థితి నెలకొంది. మున్సిపల్ అధికారులకు పలమార్లు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న దాఖలలు లేవని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9వ వార్డులో సోమేశ్వరా ఆలయానికి దగ్గరలో చెత్తాచెదారము వేయడంతో గత పది రోజుల నుండి నడిరోడ్డుపై గల చెట్ల కొమ్మలను తొలగించకపోవడం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్పటికీ చలనం లేకపోవడంతో స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గం కాలం పూర్తయిన తర్వాత మున్సిపల్ అధికారులు ఎంతో శ్రద్ధ తీసుకొని వర్షాకాలాన్ని పురస్కరించు కొని పట్టణంలో పరిశుభ్రతను పాటించి స్థానిక ప్రజల సీజనల్ వ్యాధులనుండి రక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉన్నప్పటికీ విధులలో నిర్లక్ష్యం వహిస్తూ ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారు. శ్రావణమాసం పురస్కరించుకొని పట్టణం లోని వేలాది మంది భక్తులు నిత్యం ఇదే దారి గుండా శివాలయం, రౌండ్ టెంపుల్, సోమేశ్వర ఆలయాలకు భక్తులు రాకపోకలు కొనసాగిస్తారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నా రు. ఒకవైపు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నప్పటికీ కనీసం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించకపోవడంతో రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాల్సిన బాధ్యత వార్డు ప్రజలపై ఉంటుంది. గతంలో మున్సిపల్ కమిషనర్లు ఉదయం వేళలో వార్డులలో తిరుగుతూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు.కానీ ప్రస్తుత కమిషనర్ మాత్రం ఏ ఒక్కరోజు ఒకటో వాడు మరియు ఆరవ వార్డు పద్మా నగర్ తొమ్మిదో వార్డులలో తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నది లేదని ప్రజల విమర్శిస్తున్నారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పరిశుభ్రత పై దృష్టి సారించాలని సమావేశాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ పట్టణంలో పై అధికారుల సూచనలు పాటించడం లేదని వార్డు ప్రజల గుసగుసలాడుతున్నారు . స్థానిక మంత్రివర్యులు చొరవ చూపి భక్తులకు ఎటువంటి ఆటంకం కలగాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చెన్నూర్ పట్టణంలోని పురపాలక సంఘంలో ఉన్న చెత్త వాహనాల సంఖ్య 18 అందులో ప్రస్తుతం రోజు నడుస్తున్నవి ఐదు వాహనాలు మాత్రమే అవి కూడా మెయిన్ రోడ్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే తిరుగుతున్నాయి మిగతా వాహనాలకు మెంటైనేన్స్ లేక పక్కకు పెట్టి ఉన్నట్టు సమాచారం చెత్త వాహనాలను రిపేరు చేయడంలో అలసత్వం ఎందుకని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో ఉన్న వార్డులలో చెత్త వాహనాలు రాక ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడం జరుగుతుంది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి మిగతా వాహనాలను రిపేరు చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు అలాగే కాలనీలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి ఆరవ వార్డు పద్మా నగర్ కాలనీలో కనీసం మట్టి రోడ్డు సౌకర్యము అయినా అధికారులు కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం



**మంచిర్యాల ప్రతినిధి, జులై 29 (నినాదం):** కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని బీఆర్ఎస్ నాయకులు అంకం నరేష్, గాదె సత్యం, రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 76 సంవత్సరాల వయస్సు 4 సార్లు ఎమ్మెల్యే గెలిచిన దివాకర్ రావు పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. ఆయన హయాంలో మంచిర్యాల నియోజకవర్గం అన్ని రంగంలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజీనామా చేసి విజిత్ రావు పై గెలిచి చూపించాలని పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు

**ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్**



**ఆసిఫాబాద్ ,జులై 29(నినాదం న్యూస్) :** అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆసిఫాబాద్ రాజసవ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ అర్హత గల ప్రతి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత నిరుపేదలకు రేషన్ కార్డులు అందుతున్నాయని, రేషన్ కార్డు పేదవారికి వరం లాంటిదని తెలిపారు. రేషన్ కార్డుతో సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లతో పాటు అనేక సంక్షేమ పథకాల లబ్ది పొందుతారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యంను ఉచితంగా అందిస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా కుటుంబ ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రేషన్ కార్డులలో పేర్ల మార్పులు, చేర్పులు కొరకు సమీప మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసినట్లయితే తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో చాలా దరఖాస్తులు రేషన్ కార్డు కొరకు వచ్చేవి అని, వచ్చే నెల నుండి కొత్త రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ కార్డుదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రేషన్ డీలర్లు సన్నబియ్యాన్ని పక్కదారి పట్టించినట్లయితే 6ఎ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రేషన్ కార్డులపై అర్జీలు వస్తే వెంటనే విచారణ పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు.అనంతరం శాసనమండలి సభ్యులతో కలిసి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటి, తహసిల్దార్ భూమేశ్వర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజద్ పాషా, పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం రాజిలేని పోరాటాలు నిర్వహించాలి

**మంథని జూలై 29( నినాదం) :** కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు అన్నారు. మంగళవారం మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ ఘనంగా నిర్వహించారు. సీనియర్ మున్సిపల్ కార్మికుడు వడ్లకొండ రాజయ్య జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నారని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజిలేని పోరాటాలు చేశారన్నారు.ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రావణపల్లి వెంకటస్వామి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, మున్సిపల్ కార్మికులు గడి పెల్లి మల్లేష్,చిప్పకుర్తి చందు,సింగారపు గట్టయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.